క్లుప్తంగా

ఓపెన్ డిగ్రీ పరీక్షల షెడ్యూల్ విడుదల

మహబూబాబాద్ అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు సెమిస్టర్ 1, 3, 5 పరీక్షల రుసుం ఈనెల 18లోపు చెల్లించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ ప్రిన్సిపాల్ డి.రాజు, కోఆర్డినేటర్ చిత్తనూరి మల్లేశం శుక్రవారం తెలిపారు. బీఏ, బీకాం విద్యార్థులు పేపర్‌కు రూ.150 చొప్పున, సైన్స్ విద్యార్థులు రూ.150తోపాటు ప్రయోగ పరీక్ష రుసుం కూడా చెల్లించాలన్నారు. మొదటి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 11నుంచి 17 వరకు, మూడో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 20నుంచి 26 వరకు, ఐదో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 27నుంచి మార్చి 6వరకు ఉంటాయన్నారు. వివరాలకు ఫోన్ 73829 29705 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రూ.50,116 విరాళం



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పట్టణంలో జరుగుతున్న బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన పూజలు, వేడుకలకుగాను 32వ వార్డు కౌన్సిలర్ కర్పూరపు పద్మ రూ.50,116 విరాళం కమిటీ బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వర్ రావు, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవి పెళ్లి కుమార్తె వేడుక

మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ పూజా వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో గోదాదేవి అమ్మవారిని పెళ్లి కుమార్తెను చేసే వేడుక శుక్రవారం కనుల పండుగగా నిర్వహించారు.

వినియోగించుకోవాలి

నెహ్రూసెంటర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకంలో జిల్లాలోని ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు తమ పేరును సీఎస్‌సీ సెంటర్‌లో చూసుకోవాలని ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కమల్‌చంద్‌నాయక్, సీఎస్‌సీ జిల్లా మేనేజర్ అనంతబాబురామ్ శుక్రవారం తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్యశ్రీతో పాటు కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్‌భారత్ పథకం ద్వారా రూ.5లక్షల వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవచ్చని సూచించారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

అదనపు బాధ్యతలపై హర్షం

మహబూబాబాద్ రూరల్: ఏఐసీసీ ఆదివాసీ విభాగం వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌కు అదనంగా బిహార్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ఇన్‌చార్జ్‌గా నియమించగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో బెల్లయ్యనాయక్ క్యాంప్ కార్యాలయంలో సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో లింగాల వీరభద్రం, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు వెన్నమల్ల వెంకటస్వామి, తేజావత్ శంకర్ నాయక్, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నిర్లక్ష్యం

కేసముద్రం: కేసముద్రంస్టేషన్‌లోని బైపాస్ రోడ్డుపై చేపట్టిన మరమ్మతు పనులను వెంటనే పూర్తిచేయాలంటూ శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్ పాల్గొన్నారు.

అన్యాయాన్ని ప్రశ్నించాలి

గూడూరు: ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏటూర్‌నాగారంలో ఏర్పాటు చేసిన ఐటీడీఏ అధికారులు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని ఏఎస్పీ జిల్లా కార్యదర్శి దారం నరేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9వ తేదీన సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట ఆదివాసుల హక్కులు, చట్టాలపై నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు సాంబయ్య, సుధాకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

బయ్యారం: ఈనెల 11న గూడూరులో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పార్టీ రీజనల్ కమిటీ నాయకులు విక్రమ్ సంతాపసభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం సంతాపసభ పోస్టర్లు ఆవిష్కరించారు. నాయకులు మురళి, సత్యం, జగన్నాధం, భిక్షం, వెంకన్న పాల్గొన్నారు.

పరామర్శ..

నెహ్రూసెంటర్: జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భజరంగ్‌దళ్ నాయకుడు దిడ్డి మహేష్‌ను శుక్రవారం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్ నాయక్, బీజేపీ మహబూబాబాద్ అసెంబ్లీ పాలక్ అమర్‌సింగ్‌తిలావత్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కురవి: స్కీం వర్కర్లందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు గుగులోత్ సరోజ, రైతు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం భోజనం, ఐకేపీ, అంగన్‌వాడీ, ఆశ, ఉపాధిహామీ పథకాల్లో పని చేస్తున్న స్కీం వర్కర్ల సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తార, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మరిపెడ: స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బెస్త సంపూర్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రమ, రజని, జ్యోతి, కవిత, అనితరాణి రమాదేవి, కౌసల్య, భద్రావతి, లక్ష్మీకాంత, మంగమ్మ, సరిత, శోభ, హలీమబీ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

గార్ల: స్కీంవర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గార్లలో భారీ ప్రదర్శన, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో మౌనిక, పద్మ, శోభ, సరిత, రమణ, రమ, నమ్మి, వసంత, విక్టోరియా, నీలాదేవి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

డోర్నకల్: అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ.26వేల చొప్పున కనీస వేతనం మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతా మౌనిక డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ స్వాతిబిందుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ దాసరి మల్లేశం, ధనలక్ష్మి, పద్మ, భూలక్ష్మి, అనూష, సంధ్య, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: వివిధ స్కీం కింద పనిచేస్తున్న వర్కర్స్ అందరిని ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ యోగేశ్వర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ ఇస్సంపల్లి సైదులు, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పద్మ, సరస్వతి, ఎల్లమ్మ, సునిత, సుభద్ర, వెంకటలక్ష్మీ, జ్యోతి పాల్గొన్నారు.



కురవి: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న స్కీంవర్కర్లు



డోర్నకల్: వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



గార్ల: ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న స్కీంవర్కర్లు



నెల్లికుదురులో: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు, స్కీంవర్కర్లు

కేసముద్రం: స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ మహమ్మద్ అబీద్‌అలీకి వినతి పత్రాన్ని అందజేశారు.

చిన్నగూడూరు: స్కీం వర్కర్ల రక్షణ, వర్కర్ల హక్కుల పరిరక్షణకు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రామకృష్ణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

నెహ్రూసెంటర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈశ్రమ్ పథకాన్ని అన్నిరంగాల అసంఘటిత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహాయక కార్మిక కమిషనర్ పి.జగదీష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈఎస్ఐ, ఈపీఎఫ్, ఆదాయపన్ను కట్టనివారు, జిల్లాలో పనిచేస్తున్న రోజువారి కార్మికులు, వ్యవసాయరంగ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అన్నిరంగాల కార్మికులు ఈశ్రమ్ కార్డు కోసం నమోదు చేసుకోవాలన్నారు. ప్రమాదబీమా వర్తిస్తుందని, ప్రమాదవశాత్తు అంగవైకల్యం పొందిన వారికి ఈ పథకానికి అర్హులని తెలిపారు.

ఎరువుల వినియోగం తగ్గించాలి

డోర్నకల్: సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి కె.రామారావు కోరారు. మండలంలోని పెరుమాళ్ల సంకీస గ్రామంలో పాస్ఫో బ్యాక్టీరియాపై శుక్రవారం రైతులకు నిర్వహించిన అవగాహన కల్పించారు. ఏఈఓ అవినాష్, రైతులు పాల్గొన్నారు.

భాగస్వాములు కావాలి

మరిపెడ రూరల్: గ్రామాభివృద్ధిలో గ్రామస్తులందరు భాగస్వాములు కావాలని గిరిపురం సర్పంచ్ పెద్దబోయిన జనార్దన్ అన్నారు. గ్రామంలోని వైకుంఠధామంలో శుక్రవారం బోర్‌వెల్ వేయించాడు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శాస్త్ర, రంగయ్య, మంగిలాల్, సురేష్, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఇప్పించాలని వినతి

బయ్యారం: మండలంలోని తులారాం ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో సాగు చేసుకుంటున్న రైతులకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ కింద పట్టాలు ఇప్పించాలని శుక్రవారం పలువురు రైతులు ఎమ్మెల్యే హరిప్రియకు ఇల్లందులో వినతిపత్రం అందజేశారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్, వెంకన్న, రైతులు వెంకటయ్య, వెంకటమల్లు, వీరన్న, జయరాజు, లక్ష్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోడుపట్టాలపై 10న చలోబయ్యారం..

మండలంలోని పలు గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనేతరులకు పోడుపట్టాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 10న చలో బయ్యారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, గిరిజనేతర పోడురైతులు పేర్కొన్నారు. శుక్రవారం బయ్యారంలోని సొసైటీ ఆవరణంలో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న రైతులు

కొనసాగుతున్న క్యాన్సర్ నిర్ధారణ శిబిరం



వైద్యురాలితో మాట్లాడుతున్న హరీష్‌రాజ్

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్‌కు చెందిన రోటరీ క్లబ్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి హైదరాబాద్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం రెండోరోజు నిర్వహించారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ జయలత ఆదేశాల మేరకు నిర్వహించిన ఈశిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీశ్‌రాజు, ఉప వైద్యాధికారి ఉమాగౌరీ పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మ నర్సింహారావు, రోటరీక్లబ్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ అనిత, డాక్టర్ దేవులపల్లి కేశవరావు, డాక్టర్ సౌజన్య, డాక్టర్ కీర్తి, విష్ణు, వైద్యులు పృథ్వీ, విరాజిత, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు అండగా మజ్దూర్ యూనియన్

డోర్నకల్: రైల్వే కార్మికులకు మజ్దూర్ యూనియన్ అండగా ఉంటుందని మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్ తెలిపారు. మధిర సెక్షన్‌లో కీమెన్‌గా పని చేస్తున్న రాజేందర్ విధి నిర్వహణలో రైలు ప్రమాదానికి గురై మృతి చెందాడు. డోర్నకల్ సమీపంలోని బర్లగూడెంలో శుక్రవారం మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.2లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీలు ఖాజీబాబా, చిలుకు స్వామి, మధిర, డోర్నకల్ బ్రాంచి సెక్రెటరీలు సంపత్, అంజయ్య పాల్గొన్నారు.

రైల్వేకార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

మహబూబాబాద్ రూరల్: హక్కుల సాధన కోసం రైల్వే కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన మజ్దూర్ యూనియాన్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్, అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీలు ఖాజాబాబా, చిలుకు స్వామికి శుక్రవారం మహబూబాబాద్ రైల్వేస్టేషన్లో ఘనస్వాగతం పలికారు. మహబూబాబాద్ సెక్షన్ కార్యాలయంలో మజ్దూర్ యూనియన్ క్యాలెండర్లను సీనియర్ సెక్షన్ ఇంజినీర్ రాజమౌళితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ సెక్రెటరీ యుగంధర్, చైర్మన్ ముకుందం, అసిస్టెంట్ సెక్రెటరీలు మోహన్ కుమార్, బాబురావు, వైస్ చైర్మన్ భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న రవీందర్

పీఆర్టీయూ, యూటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ



డోర్నకల్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, ఎంపీడీఓ అపర్ణ, సీఐ జె.వెంకటరత్నం, ఎంఈఓ పూల్‌చంద్, హెచ్ఎం మరియా మాణిక్యం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సీతారాములు, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్

మరిపెడ: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీఓ రామకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జెడ్పీ ఎస్ఎస్ హెచ్ఎం మాధురి, సంఘం జిల్లా కార్యదర్శి జనార్దనాచారి, తదితరులు పాల్గొన్నారు.



పెద్దవంగరలో..

పెద్దవంగర: మండల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్, డైరీలను రాష్ట్ర బాధ్యులు సోమయ్య, ప్రభాకర్ రెడ్డి మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ కుమార్‌లతో కలిసి ఆవిష్కరించారు.

మహాసభలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఐదో మహాసభలు జనవరి 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నేగుడ, సాగర్ రోడ్డులోని బీఎంఆర్ సార్థా కన్వెన్షన్‌లో జరగనున్నాయని, సభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహాసభల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడారు. మహాసభలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు హుస్సేన్, మంజుల, మానుకోట, కురవి మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంజీవ, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

గూడూరు: ఇంటి పరసర ప్రాంతాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతతో అహార జాగ్రత్తలు పాటిస్తే ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ మాలోతు సునీత, డాక్టర్ ఆర్.రజిత అన్నారు. మండలంలోని మర్రిమిట్ట గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం హోమియో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు అన్సారీ, ఎం. మనోహర్, సంజీవరావు, శైలజ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

నెహ్రూసెంటర్: నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం సంఘం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు భూక్య సతీష్, హరికృష్ణ, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లల గుర్తింపుపై సర్వే

బయ్యారం: మండలంలోని పలు గ్రామాల పరిధిలో బడిబయట ఉన్న పిల్లల గుర్తింపుపై శుక్రవారం సీఆర్పీలు సర్వే నిర్వహించారు. 6నుంచి 19 సంవత్సరాల వయసు ఉండి బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి బడీడు ఉన్న పిల్లలను వచ్చే జూన్‌లో పాఠశాలకు పంపేందుకు వీలుగా ఈ సర్వేను చేపడుతున్నట్లు ఎంఈఓ పూల్‌చంద్ తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు బాబులాల్, రవీందర్, రమేష్, భాస్కర్, కర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

గార్ల: మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణంతో గార్ల పట్టణంలో దెబ్బతిన్న సీసీ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఏఈ వసుంధరపై ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్ అధ్యక్షతన గార్లలో మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా కొనసాగింది. సమావేశంలో మిషన్ భగీరథ ఏఈ వసుంధర తమ ప్రగతి నివేదికను చదువుతుండగా, ఎంపీటీసీలు లేచి ఇటీవల రూ.1.10కోట్ల వ్యయంతో గార్ల పట్టణంలో కొత్తగా సీసీ రోడ్లు నిర్మించారని, మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టడంతో ఇట్టి రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని సమావేశంలో ఏఈపై మండిపడ్డారు. గార్ల, పినిరెడ్డిగూడెం, గోపాలపురం పంచాయతీల్లో గుడుంబా తయారు చేసి విచ్చలవిడిగా గుడుంబా విక్రయాలు కొనసాగుతున్నా, సంబంధిత ఆబ్కారీ శాఖ అధికారులు గుడుంబా విక్రయదారుల నుంచి నెలవారి మాముళ్లు దండుకొని వెళ్లిపోతున్నారని సమావేశంలో ఎంపీపీ అబ్కారీశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు సమస్యలపై సర్వసమావేశం జరిగింది. సమావేశంలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, తహసీల్దార్ రాము, ఎంపీడీఓ రవీందర్, ఎంపీటీసీలు రమేష్, నాగరాజు, నాగమణి, సర్పంచ్‌లు బన్సీలాల్, మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.



ఏఈని ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ

పార్టీ బలోపేతానికి కృషి



డోర్నకల్: మాట్లాడుతున్న రమేష్‌రాథోడ్

డోర్నకల్/కురవి/దంతాలపల్లి: డోర్నకల్ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తున్నామని బీజేపీ నియోజకవర్గ పాలక్, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మండలస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నర్సింహులపేటలో శనివారం జరగనున్న వర్చువల్ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొని సరళ్ యాప్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి మండలం నుంచి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభారి ఈవీ రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు బాసాని నాగేశ్వర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మన ఊరు–మన బడి పనుల పరిశీలన

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు–మన బడి పనులను ఈఈ సురేష్ శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన పనులపై ఆరా తీశారు. అనంతరం ఉగ్గంపల్లి గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ విద్యాసాగర్, ఏఈ శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

ఆర్థికసాయం

మరిపెడ రూరల్: మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి పడి మృతి చెందాడు. టాడి కార్పొరేషన్ నుంచి రూ.25వేలు మంజూరు కాగా, ఇట్టి చెక్కును బీసీడీఓ నర్సింహా, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌనీ వెంకన్న, యామగాని వెంకన్నలు శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు.

విద్యార్థులకు ఆత్మస్థైర్యం అవసరం

తొర్రూరు: విద్యార్థులకు ఆత్మస్థైర్యం అవసరమని కేజీబీవీ ప్రత్యేకాధికారి బి. శైలజ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో బాలికలు ఎదుర్కొనే సమస్యలపై 'ధీర' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

'లైవ్' కోర్డినేటర్ల ఎన్నిక

మరిపెడ రూరల్: మరిపెడ మండలం వెంకట్‌తండ గ్రామ పంచాయతీ పరిధిలోని లంబాడీల ఐక్య వేదిక (లైవ్) కోర్డినేటర్‌గా గుగులోతు బాసు నాయక్, యూత్ విభాగం కోర్డినేటర్‌గా గుగులోతు రామారావునాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త గుగులోతు రమేష్‌నాయక్ శుక్రవారం తెలిపారు.

తెగిపడిన విద్యుత్ తీగలు

గార్ల: మండలంలోని సేరిపురం గ్రామ సమీపంలో వరినాట్లు వేసే పొలంలో 11కేవీ విద్యుత్ లైన్ తీగ శుక్రవారం తెగిపడ్డాయి. సర్పంచ్ ధరావత్ సక్రు వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. విద్యుత్ సిబ్బంది సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేశారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

దంతాలపల్లి: మండల కేంద్రంలో సూర్యాపేట ప్రధాన రహదారిపై నిర్మించిన అక్రమ కట్టడాలను పంచాయతీరాజు శాఖ అధికారులు శుక్రవారం తొలగించారు. ఎంపీఓ అప్సర్‌పాషా మాట్లాడుతూ.. దుకాణదారులకు నోటీసులు జారీ చేసి తొలిగిస్తున్నట్లు తెలిపారు.

మండల కమిటీ ఎన్నిక

కేసముద్రం: కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా బానోత్ విక్టరీ పాల్ ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహకులు పిల్లి కుమారస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ రూబెన్‌పాల్, ప్రధానకార్యదర్శి ఈఎస్ ప్రభుజీవన్, ట్రెజరర్ ఇజ్రాయిల్, ముఖ్యసలహాదారులు సుధాకర్, సురేష్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

'రైతుబంధు' ఇవ్వాలి

కురవి: దరఖాస్తు చేసుకున్న ప్రతీ రైతుకు రైతుబంధు ఇవ్వాలని వికలాంగుల జాతీయ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సీతారామయ్య, సారయ్య, మల్లికార్జున్, ఉమేష్, రవీందర్, మహేష్, లక్ష్మణ్, వీరన్న, పద్మ, మణెమ్మ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఈదుల పూసపల్లి గ్రామానికి చెందిన గునిగంటి రాజు శుక్రవారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడడంతో గాయాలయ్యాయి. మానుకోట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న గీత కార్మికుడిని పరామర్శించారు.

విద్యుత్ ఉత్పత్తిలో టాప్

మరిపెడ: పునరుత్పాదక విద్యుత్‌లో రాష్ట్రం టాప్‌లో ఉందని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ.. కేంద్రం నిర్దేశించిన లక్ష్యం కంటే 254 శాతం అదనపు విద్యుత్ ఉత్పత్తి చేసిందన్నారు. సీఎం మార్గదర్శనంలో ఘనత సాధించిందన్నారు.

మిరప తోటల పరిశీలన

డోర్నకల్: మండలంలోని దుబ్బతండాతో పాటు పలు గ్రామాల్లో శక్తిధర్ మిరప విత్తన కంపెనీ ఆధ్వర్యంలో మిరప తోటల పరిశీలన కార్యక్రమం ఏర్పాటు చేయగా గుంటూరు జిల్లాతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు మిరప తోటలను పరిశీలించారు. శక్తిధర్ కంపెనీ ప్రతినిధి అనిల్‌కుమార్ రైతులకు వివరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కేసముద్రం: సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం కేసముద్రంవిలేజ్ జెడ్పీఎస్ఎస్‌లో నటరాజ కళానికేతన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కళానికేతన్ అధ్యక్షుడు చీకటి వెంకట్రాంనర్సయ్య, హెచ్ఎంలు కొత్త జగన్మోహన్‌రెడ్డి, శాంతకుమారి పాల్గొన్నారు.

నేడు ప్రతిభా పోటీలు

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నేడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష నిర్వహించబడునని తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం జిల్లా శాఖ బాధ్యులు రవికుమార్ తెలిపారు. స్వరూపారాణి, స్వప్న, ఉమాదేవి పాల్గొన్నారు.

ముహూర్తం ఖరారు

కేసముద్రం: ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన మహోత్సవానికి మే 29, 30, 31వ తేదీలలో ముహూర్తం ఖరారైనట్లు సర్పంచ్ యాకయ్య శుక్రవారం తెలిపారు.

బీజేపీతోనే తెలంగాణకు విముక్తి

తొర్రూరు/పెద్దవంగర: కేసీఆర్ చేతిలో బంధీగా మారిన తెలంగాణకు బీజేపీతోనే విముక్తి లభిస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో కృషి చేయాలన్నారు. నేడు హైదరాబాద్‌లో బండి సంజయ్ అధ్యక్షతన 119 అసెంబ్లీ నియోజకవర్గాల బూత్ స్థాయి సమావేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. మహాసమ్మేళన సమావేశాలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడతారని తెలిపారు. ఈకార్యక్రమాల్లో అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ అధ్యక్షుడు సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.